విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 31, జూలై 2025

కదం తొక్కిన కామ్రేడ్స్

- రేపరేపలాడిన ఎర్రజెండా
- డప్పుల శబ్దంతో మార్మోగిన డోన్

విశాలాంధ్ర -డోన్ : కామ్రేడ్స్ కదం తొక్కారు. పురుషులు ఎర్ర చొక్కాలు.. మహిళలు ఎర్ర చీరలు ధరించి.. ఎర్రజెండా చేతబట్టి సీపీఐ జిందాబాద్ అంటూ నినాదలు చేశారు. పట్టణ నడిబొడ్డున ఎర్రజెండా రెపరెప లాడింది. సీపీఐ జిల్లా రెండో మహాసభలు అట్టహసంగా జరిగాయి. పట్టణ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు, తోర ణాలతో పట్టణమంత ఎరుపు మాయమైంది.

అక్కటుకున్న ర్యాలీ : సీపీఐ జిల్లా మహాసభల సంద ర్భంగా స్థానిక కొత్త బస్టాండ్ నుంచి నిర్వహించిన ర్యాలీ పలువురిని ఆకట్టు కుంది. ర్యాలీలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామకృష్ణతో పాటు జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు, ఆవుల శేఖర్, లెనిన్ బాబు, మనోహర్ మాణిక్యం, నభీరసూల్ తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో జిల్లా లోని 29 మండలాల శాఖల నుంచి నాయకులు, కార్యకర్తలు, మండలాల బ్యానర్ పట్టుకుని ర్యాలీలో ఆకర్షనీయంగా నిలిచారు. ర్యాలీ ముందు రోళ్ల పాడు కళా కారుల డప్పుల నృత్యం, మహిళల కోలాటం, ఏపీ ప్రజానాట్య మండలి నాయకులు నాగరాజు, వాసు, శివ య్య, నాయక్, వెంకటరాముడుల ఆటపాట అందరిని అక్కటు కుంది. ర్యాలీ ముందు కవాతు అందరి చూపుని మలిపింది.

జిల్లా సమగ్రాభివృద్ధికోసం ఉద్యమం : జిల్లా సమగ్రాభివృద్ధికోసం ఉద్యమిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు అన్నారు. జిల్లాలో ఇరుపార్టీలల్లో ఒకే సామాజిక వర్గం పరిపాలన కొన్నాసిగిస్తోందన్నారు. ఇరు పార్టీలల్లో బంధువులు ఉండి, సామాన్య ప్రజలు రాజకీయంగా ఎదగనీయడం లేదన్నారు. నంద్యాల కేంద్రంగా నకిలీ విత్తనాలు తయారు చేస్తూ, రైతులను ముంచుతున్నారని, ఎర్రజెండా రైతుల పక్షాన నిలుస్తుందన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం భూములిచ్చిన రైతులకు అన్యాయం చేస్తున్నారని మండి పడ్డారు. ఆయా గ్రామాల యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తు న్నారని, రైతుల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి పి.భీమలింగప్ప మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ప్రతి గ్రామానికి సీపీఐ పార్టీ శాఖలు విస్తరంప చేయాలన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ.. పార్టీని ముందుకు తీసు కెళ్లాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా సహాయ కార్య దర్శి బాబా ఫకృద్దీన్, కె.రాధాకృష్ణ, పి.సుంకయ్య, రఘు రామ మూర్తి నాగ రాముడు, భాస్కర్, మోట రాముడు, పట్టణ కార్యదర్శి బి.నారా యణ, లక్ష్మీదేవి, రజిత, రామాంజ నేయులు, రవి మోహన్, భార్గవ్, మహేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర జెండంటే నాకు ఇష్టం.. ఎర్ర జెండా పట్టుకుంటే ధైర్యం వస్తాది : సీపీఐ మహాసభల సందర్భంగా ర్యాలీలో ఓ బాలుడు ఎర్రజెండా చేత బట్టి ర్యాలీలో ఆకర్షణగా నిలి చాడు. తన అవ్వతో పాటు సభకు వచ్చిన ఆ చిన్న బాలుడు జెండా భుజాన వేసుకుని, జెండా వైపు తదేకంగా చూస్తూ ర్యాలీలో నడిచాడు. చూపరులు బాలుడిని చూస్తూ ఔరా అనుకున్నారు.

ఔషధాల తావు ఇదేనా..

విశాలాంధ్ర - రుద్రవరం: లక్షలాది రూపాయలను వెచ్చించి ప్రజలకు నాణ్యమైన మందులను పంపిణీ చేసి ప్రజలను ఆరోగ్యవంతులుగా చేసేందుకై ఉచితంగా పంపిణీ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు విరుద్ధంగా కొన్ని సచివాలయాలలో ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది స్థానికంగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వం సరఫరా చేసిన మందులను ప్రజలకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఉండడంతో ప్రభుత్వం పంపిణీ చేసిన మందులు గుట్టలు గుట్టలుగా పెరిగిపోతున్నాయి. నిల్వ ఉంచిన మందులను ఏమి చేయాలో తెలియక సిబ్బంది సచివాలయంలోనే ఓ మూలకు మందులను పడేసిన వైనం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని నాగులవరం సచివాలయంలో ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గ్రామంలోని ప్రజలకు అనారోగ్య రీత్యా జబ్బు చేస్తే వారికి పరీక్షలు చేయించి తగిన మందులను వారికి అందివ్వకుండా పోవ డంతో ఎక్కడి మందులు అక్కడే నిల్వ ఉండిపోయాయి. ప్రభుత్వం పంపిణీ చేసే మందులను నిల్వ ఉంచేందుకు గాను ప్రభుత్వం కొంత నిధులను కేటాయించి స్టాండ్లను కొనుగోలు చేసి అక్కడ ఏర్పాటు చేసుకుని అక్కడే మందులను భద్రపరుచుకోవాల్సి ఉంది. మందులను భద్రంగా పెట్టేందుకు ఏమీ లేకపోవడంతో సచివాలయంలోని ఓ గదిలో మూలకు గుట్టలు గుట్టలుగా ప్రజలకు అందించే మందులను పడేశారు. ప్రజలకు జబ్బు చేసి చూపించుకునేందుకు అక్కడికి వచ్చినవారికి మూలన పడేసిన మందులనే ఇస్తున్నారా, లేక బయటికి వెళ్లి కొనుక్కోమని చెబుతున్నారా, ప్రజల ఆరోగ్యం పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యం. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు ఆరోగ్యవంతమైన మందులను పంపిణీ చేసి, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇన్‌యాక్టివ్ ఉన్న రైతుల ఖాతాలను వెంటనే పునరుద్ధరించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: అన్నదాత సుఖీభవ లబ్ధి కోసం ఇన్ యాక్టివ్ ఉన్న రైతుల ఎన్పిసిఐ ఖాతాలను వెంటనే పునరుద్ధరించు కునేలా వేగవంతంగా చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యా లయం నుండి అన్నదాత సుఖీభవ, యూరియా లభ్యత అంశాలపై రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 2వ తేదీన రాష్ట్రంలో ఉన్న రైతులకు ఆర్థిక స్వావలంబన కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా చేయూత ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలో సుమారుగా 2.07 లక్షల మంది రైతులకు ఉన్నారని, అందులో 1.97 లక్షల మందికి ఈకెవైసి, ఎన్పిసిఐ ఖాతాలు మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. మిగతా రైతులకు కూడా వెంటనే ఈకెవైసి, ఎన్పిసిఐ మ్యాపింగ్ అయ్యేలా చూడాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకంనకు సంబం ధించి నగదు లబ్ధి రైతుల ఖాతాలో జమ చేసేలా అనునిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లాలో వివిధ మండలాలలో ఇంకను 2,463 రైతులకు ఈకెవైసి పెండింగ్ ఉన్నాయని, తక్షణమే వాటిని పూర్తి చేయాలన్నారు. జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని అవసరం మేరకు మాత్రమే వినియోగించుకోవాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 700 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని, వాటితోపాటు ఇంకా అదనంగా 1300 మెట్రిక్ టన్నుల యూరియా కూడా జిల్లాకు వస్తోందని, ఇదంతా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో జెసి సి. విష్ణు చరణ్, ఆర్డీవోలు తాసిల్దార్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, మార్క్ఫెడ్, ఎల్డీఎం, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండలానికి రానున్న మంత్రి బీసీ

విశాలాంధ్ర-అవుకు: అవుకు జలాశయం వద్ద నిర్వహించనున్న జలహారతి కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు రానున్నారు. చర్లోపల్లి గ్రామ సమీపంలో ఉన్న జీఎన్ఎస్ఎస్ స్లూయిస్ గేట్ల నుండి రెండు గేట్ల ద్వారా కడప జిల్లాకు నీటిని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు నీటిని విడుదల చేయనున్నట్లు ఎస్ఆర్బిసి అధికారులు తెలిపారు. అనంతరం గంగమ్మకు జలహారతి కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,అవుకు, జమ్మలమడుగు ఎస్ఆర్బిసి ఈఈలు శుభకుమార్, చంద్రశేఖర్ పాల్గొననున్నారు.

అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర - పాణ్యం: నేటి యువత అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ శ్వేత కుమారి పేర్కొన్నారు. ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఈ కార్యక్రమం విద్యార్థులకు, యువతకు పరిశోధన, ఆవిష్కరణ, వ్యాపార ప్రారంభానికి మంచి ప్రేరణ నిచ్చిందని ఇంక్యుబేషన్ సదుపాయాలు అభివృద్ధి సదుపా యాలు యువత అవకాశాలు అనే అంశంపై ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత ఎంత త్వరగా తమ ఆలోచనలను వ్యాపార పరంగా అభివృద్ధి చేసుకోవచ్చు వివరించారు. ప్రభుత్వ సంస్థల నుంచి లభించే ఇంక్యుబేషన్ సదుపాయాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్.టి. జయ చంద్ర ప్రసాద్, డీన్.డాక్టర్ రామిరెడ్డి, కన్వీనర్ డాక్టర్ పి.వి.గోపీకృష్ణ రావు, ఐఐసీ కన్వీనర్ టి.శాంతల పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్‌గా నిజాముద్దీన్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: రాయలసీమ, నెల్లూరు జిల్లాలలో ఉన్న లయన్స్ క్లబ్‌లతో ఏర్పడిన 316జె జిల్లా గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ నంద్యాల లయన్స్ క్లబ్‌కు చెందిన నిజాముద్దీన్‌ను జోనల్ చైర్మన్ గా నియమించారు. గత సంవత్సరం నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా చేసిన విస్తృత సేవలు గుర్తించి నంద్యాల, నంద్యాల సేవా ప్రగతి, బేతంచర్ల, ఆదోని లయన్స్ క్లబ్బులతో కూడిన జోన్‌కు నిజాముద్దీన్ ను చైర్మన్‌గా ఎంపిక చేశారు. జోన్‌లో ఉన్న క్లబ్బులలో సేవలను నిజాముద్దీన్ పర్యవేక్షించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ జోన్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు ఏవిఆర్ ప్రసాద్, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు లకు ధన్యవాదాలు తెలిపారు. జోన్ లో ఉన్న క్లబ్బులలో సేవలను విస్తృతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

జవాన్ మృతికి సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని పెద్దవంగలి గ్రామానికి చెందిన జవాన్ అశోక్ (26) మృతికి ఆళ్ళగడ్డ నియోజకవర్గ టిడిపి నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సంతాపం తెలియజేసారు. బుధవారం గ్రామానికి చేరుకుని జవాన్ అశోక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. జవాన్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, నాయకులు పాల షరీఫ్, నాగేంద్ర, సల్లా నాగరాజు, కొలిమి హుస్సేన్ వల్లి, టిఎన్ఎల్ పుల్లయ్య, డిఎం బాష, మురళి, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా కుంభాభిషేక మహోత్సవం

- తరలివచ్చిన మంత్రులు ఆనం, బీసీ
- నవ నరసింహ క్షేత్రాలు ఏపీలో ఉండడం అదృష్టమన్న మంత్రులు
- ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని పూజలు
- రాంకో పునర్నిర్మాణం చేయడం అభినందనీయ మన్న మంత్రులు

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని కొండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సంప్రోక్షణ కుంబాభిషేక మహోత్సవాలను అశేష భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం నాలుగవ రోజు నిర్వహించిన స్వామి వారి కుంబాభిషేక మహోత్సవానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రహదారులు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు, రాంకో చైర్మన్ వెంకట రామరాజులు తరలివచ్చారు. మహోత్సవానికి తరలివచ్చిన మంత్రులకు నాయకులు కార్యకర్తలు భక్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఐదు శతాబ్దాల కిందట శ్రీకృష్ణదేవరాయల పాలనలో నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం జీర్ణ దశకు చేరుకోవడంతో రాంకో యజమాన్యం రూ. 7.50 కోట్లలతో పునర్నిర్మించి పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను టీటీడీ ప్రధాన అర్చకులు వేణుగోపాల స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించారు. మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ముగింపు రోజు స్వామివారి సంప్రోక్షణ కుంబాభిషేక మహోత్సవానికి భారీగా భక్తులు తరలి రావడంతో ఆధ్యాత్మికత వెల్లువిరిసింది. ఆలయ శిఖర కుంబాభిషేకం, ధ్వజస్తంభ ప్రతిష్ట, గాలిగోపురం కలశం, హెూమ యజ్ఞం తదితర వాటిలో పాల్గొని అనంతరం నర సింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు.

నవ నరసింహ క్షేత్రాలు ఏపీలో ఉండడం అదృష్టం : ఏపీలో నవ నరసింహ క్షేత్రాలు ఉండడం ప్రజల అదృష్టమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. భగవంతుని లీలలు ఎవరికి అర్థం కావని శ్రీ లక్ష్మీనరసింహస్వామి మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. ఐదు శతాబ్దాల కిందట నిర్మించిన నరసింహ స్వామి ఆలయన్ని రాంకో యాజమాన్యం పునర్ నిర్మించడం ఎంతో అభినందనీయమన్నారు.

ఆలయాన్ని పునర్ నిర్మించాలని ఆనాడే కోరాం : ఐదు శతాబ్దాల కిందట నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం జీర్ణదశకు చేరుకోవడంతో ఆలయాన్ని పునర్ నిర్మించాలని ఆనాడే రాంకో యజమాని కోరమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. 2014-19 వరకు తాను బనగానపల్లి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూమి పూజ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేశారన్నారు. భూమి పూజ కార్యక్రమం అప్పుడే ఆలయ జీర్ణ దశ స్థితిని రాంకో యజమానికి తెలిపి పునర్ నిర్మించేలా చేశామన్నారు. ఆరు సంవత్సరాలు శ్రమించి రాంకో యజమాన్యం 7.50 కోట్ల రూపాయలతో పునర్నిర్మించి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఎంతో ఆనందం కలిగిస్తున్నదన్నారు. మహోత్సవ కార్యక్రమానికి టిడిపి మండల కన్వీనర్ మూలె రామేశ్వర్ రెడ్డి, విఆర్ లక్ష్మీరెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులుగొంగటి హుస్సేన్ రెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి,మండల తెలుగు యువత కార్యదర్శి నంద్యాల ప్రసాద్, కృష్ణ రంగారెడ్డి, గొంగటి చంద్రశేఖర్ రెడ్డి, గూలి నాగేశ్వరరెడ్డి, నిమ్మకాయల దస్తగిరి, ఇటిక్యాల శివారెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, అందే రాము, గోపాల్, నాయకులు పాల్గొన్నారు.

అహోబిలేసుడి సన్నిధిలో మాజీ ఎంపీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలోని లక్ష్మి నరసింహ స్వామి వారిని నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాప్ రెడ్డి, సతీమణి గంగుల చంద్రలేఖలు దర్శించుకుని పూజలు చేశారు. ఆలయం వద్దకు వారు రాగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ స్వామి వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అహోబిలం మాజీ ప్రెసిడెంట్ నాసారీ వెంకటేశ్వర్లు ఉన్నారు.

అహోబిలేసుని సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే గంగుల : అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, గంగుల సుదర్శన్ రెడ్డిలు బుధవారం దర్శించుకున్నారు. ఆయన రాక సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో కొలువురిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకున్నారు.

సారా.. అమ్మితే కఠిన చర్యలు

విశాలాంధ్ర నంద్యాల రూరల్ : జిల్లా వ్యాప్తంగా అక్రమ సారా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం వివిధ గ్రామాలను సందర్శించి తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రొవిషన్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. సారా అమ్మేవారిని సుమారుగా 70 మంది దాకా వారిని కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు. మండలంలో బెల్ట్ షాపులు ఎక్కడ ఉన్నా వారిపై చర్యలు తీసుకుని కేసులో నమోదు చేస్తామని హెచ్చరించారు.

జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను ఆయన కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి నంద్యాల జిల్లా రైల్వే సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సంబంధిత ప్రధాన సమస్యలు కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, రైల్వే ప్రయాణికుల సౌకర్యం, మెరుగైన కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలు రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్ళానని, కేంద్ర రైల్వే శాఖ మంత్రి తమ అభ్యర్ధనలను పరిగణించి, తగిన పరిష్కారాలను త్వరితగతిన తీసుకుంటామని హామీ ఇచ్చారని, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి అందిస్తున్న మద్దతుకు రైల్వే శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని భారతి విద్యా మందిరం పాఠశాల విద్యార్థులు ఖేల్‌కూద్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి విజయాలు సాధించారని పాఠశాల కార్యదర్శి చెంచు సుబ్బారావు గుప్తా,ఉపాధ్యక్షులు మేడా ప్రభాకర్‌లు నన్నారు. స్థానిక పాఠశాలలో హెచ్ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం అభినందన సభ ఏర్పాటు చేసారు. వారు మాట్లాడుతూ ఈనెల 26, 27 తేదీల్లో బేతంచెర్ల ఉన్నత పాఠశాలలో జరిగిన ఖేల్కుద్ పోటీలలో షాట్ పుట్ పోటీలలో జగదీష్ ప్రథమ స్థానం, యోగాలో అవినాష్ రెడ్డి ప్రథమ స్థానంలో, 400 మీటర్స్ రన్నింగ్ నందు హుసేని ద్వితీయ స్థానం సాధించడం జరిగిందన్నారు. క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులను కమిటీ కార్యదర్శి ఆర్‌సి సుబ్బారావు గుప్తా, ఉపాధ్యక్షులు మేడా ప్రభాకర్, సహకారదర్శి సుంకు రాజేష్‌లు బహుమతులు అందజేసి అభినందించారు.

రాజకీయాలకు అతీతంగా సేవలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: శిల్పా సేవాసమితి ద్వార దశాబ్దానికి పైగా రాజకీయాలకతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, మంచిని ప్రోత్సహించాల్సింది పోయి అడ్డుకుంటున్నారని ఇది సరికాదని, దీంతో ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పార విచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆద్వర్యంలో 133 మంది మహిళలకు 21 లక్షల 6 వేల రూపాయల విలువగల చెక్కులను మాజీ ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. కార్యక్రమానికి బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ అధ్యక్షత వహించగా, బ్యాంక్ మేనేజర్ హరిలీల, సేవా సమితి మేనేజర్ లక్ష్మీ నారాయణ, వైసిపి నాయకులు పిపి మధుసూదన్ రెడ్డి, శివ నాగిరెడ్డి, దామోదర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దకాలంపైగా నంద్యాల ప్రజలకు ఎటువంటి లాభా పేక్షలేకుండా శిల్పా సేవాసమితి ఆధ్వర్యంలో శిల్పాసహకార్, రైతు సహకార్, మహిళా సహకార్, ఉచిత మినరల్ వాటర్, వైఎస్సార్ కళ్యాణ మండపం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సేవాకార్యక్రమాలను కొందరు పనిగట్టుకొని అడ్డుకుంటున్నారని, అందువల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలన్నారు. తాము చేస్తున్న సేవాకార్యక్రమాలకు అడ్డుకునేవారు అంతకంటే ధీటుగా పోటీపడి ప్రజలకు వారు సేవలను అందించాలని హితవు పలికారు. శిల్పా మహిళా సహకార్ ద్వార రుణాలను పొందిన మహిళలకు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.

నూతన తరగతి గదుల ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెరికల్చర్ తరగతులను అధునీకరించి శాశ్వత కాంక్రిట్ నిర్మాణం కొరకు నాడు ఏవి. నారాయణరెడ్డి 15 లక్షల రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో భవన నిర్మాణ కాంట్రక్టరుకు తరగతుల నిర్మాణం చేపట్టడానికి సర్ణోత్సవ వేడుకలు రోజున అందజేశారు. ఈ రోజు నూతనంగా నిర్మించబడిన రెండు తరగతి గదులను ప్రిన్సిపాల్ సుంకన్న అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగింది. నూతన గదుల ప్రారంభోత్సవానికి ఆవుల వెంకటనారాయణ రెడ్డి, వారి సతీమణి ఆవుల జయసుధ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది, ఆవుల పుల్లారెడ్డి, చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 15. లక్షల రూపాయలతో రెండు తరగతి గదులను నిర్మించదు జరిగింది. ఈ కార్యక్రమంనికి మాజీ డిఐఈఓ డి.సునీత నందికొట్కూరు ప్రిన్సిపల్ రఘు రామచార్యులు, పానులపాడు కళాశాల ప్రిన్సిసల్, విఎం వెంకటేశ్వర్లు, అధ్యాపక బృందము, అధ్యాపకేతర బృందం, కళాశాల విద్యార్థి కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నాదు.

ఆలయాల అభివృద్ధికి మంత్రి సహకరించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: ఆలయాల అభివృద్ధికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి నిధులు విడుదల చేసి యాగంటి ఆలయాం, నందవరం చౌడేశ్వరి అమ్మవారి ఆలయం అభివృద్ధికి సహకరించాలని యాగంటీ ఆలయ ఈవో పాండురంగారెడ్డి, అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి మహేశ్వర్ రెడ్డి, నందవరం ఆలయ ఈవో పాండురంగారెడ్డి, అభివృద్ధి చైర్మన్ పివి కుమార్ రెడ్డి కోరారు. బనగానపల్లె నియోజవర్గం పర్యటన సందర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ నివాసానికి మంత్రి ఆనం నారాయణరెడ్డి రావడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా దంపతులు ఆనం నారాయణరెడ్డిని సన్మానించి వినాయ కుని చిత్రపటాన్ని బహూకరించారు. అదేవిధంగా నందవరం యాగంటి ఆలయ సిబ్బంది ఉమామహేశ్వర స్వామి, చౌడేశ్వరి దేవి చిత్రపటాన్ని బహుకరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

అహోబిలంలో జైళ్ల శాఖ డీజీపీ పూజలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహోబిలం లక్ష్మీనరసింహస్వామి వారిని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జైళ్ల శాఖ డిజిపి అంజనీ కుమార్ దర్శించుకున్నారు. ఆయన రాకతో ఆలయ అర్చకులు మరియు సబ్కా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఆరో కన్స్ట్రక్షన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శెట్టి విజయ్ కుమార్, టిడిపి ఉమ్మడి కర్నూల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. డిజిపి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. అనంతరం స్వామివారి ఆలయ చరిత్ర గురించి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, రూరల్ ఎస్సై వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

పీరు సాహెబ్ పేటలో తొలి అడుగు కార్యక్రమం

విశాలాంధ్ర- మిడుతూరు: మండల పరిధిలోని పీరు సాహెబ్ పేట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం బుధవారం మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమం అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అర్హులై ఉండి పథకాలు పొందని లబ్ధిదారులకు మళ్లీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో బాగంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఫ్రీబస్ అమలు చేయనున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, టీడిపి నాయకులు రామేశ్వర్ రెడ్డి, వడ్డే జయరాముడు వెంకటేశ్వర రెడ్డి, నరసింహ గౌడ్, షబ్బు, పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 31, జూలై 2025

24వ సీపీఐ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర - కర్నూలు : 9, 10, 11, తేదీల్లో జరిగే సీపీఐ జిల్లా 24వ మహాసభల వాల్ పోస్టర్లను స్థానిక సీఆర్ భవన్ నందు మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షులు కె.జగన్నాథం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్పలు బుధవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.జగన్నాథం, మునెప్పలు మాట్లాడుతూ నిత్యం పేద మధ్యతరగతి ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించడమే కాకుండా కూడు గూడు లేని నిరుపేదల కోసం దున్నేవాడికే భూమి కావాలని సమరశీల పోరాటాలు నిర్వహించి, లక్షల ఎకరాల సాగు భూమిని పేద ప్రజలకు పంచడమే కాకుండా ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన చరిత్ర పార్టీకి ఉందని, అలాంటి పార్టీ కర్నూలు జిల్లా 24వ మహాసభలు ఆగస్టు 9, 10, 11 తేదీల్లో కర్నూలు నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి చర్చ వేదిక కానున్నాయని, ఈ మహాసభల విజయవంతం కోసం జిల్లా ప్రజానికం సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీ కర్నూలు నగర సహాయ కార్యదర్శులు జి.చంద్రశేఖర్, సి.మహేష్, నగర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, బీసన్న, కుమారు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏపీ మహిళా సమాఖ్య, నగర కార్యదర్శి భారతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అర్హులైన రైతులందరికి
అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు జమ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో అర్హులైన రైతులందరికీ నిధులు జమ చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం నిధులు జమ చేసే అంశంపై వ్యవసాయ శాఖ అధికారులతో, తహసీల్దార్ లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 275749 మంది రైతులకు గాను 2107 మంది రైతులకు ఈ-కెవైసి పెండింగ్ ఉందని, వీరికి వెంటనే ఈకేవైసీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌతాళం 258, హొలహర్వి 195, చిప్పగిరి 182, పత్తికొండ 180, ఆలూరు 172 పెండింగ్‌లో ఉన్నాయని, ఎందుకు పెండింగ్ ఉందని కలెక్టర్ సంబంధిత వ్యవసాయ అధికారులను ఆరా తీశారు. వ్యవసాయ అధికారులు స్పందిస్తూ అందులో కొంత మంది ఇతర నగరాల్లో, పట్టణాల్లో ఉన్నారని, కొంత మంది మరణించిన వారు ఉన్నారని వివరించారు. గైడ్‌లైన్స్ ప్రకారం చర్యలు తీసుకుని పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎన్పీసీఐ మ్యాపింగ్, రైతులు 8755 మంది ఉన్నారని, ఇందులో ఆదోని, దేవనకొండ, కృష్ణగిరి, కౌతాళం మండలాల్లో ఎన్పీసీఐ మ్యాప్ కానివి చాలా ఎక్కువ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే మ్యాపింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి వీటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్పీసీఐ మ్యాపింగ్ కాని రైతుల అకౌంట్లను ఆధార్ మ్యాపింగ్ చేసే విధంగా బ్యాంకు అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు.

రైతులకు విజ్ఞప్తి : ఈ కేవైసీ, ఎన్పీసీఐ మ్యాపింగ్ కాని రైతులు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి ఈ-కెవైసి, మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. మీ సేవా కేంద్రాలు లేదా సెక్రటేరియట్లకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు.. ఎన్పీసీఐ మ్యాపింగ్ కాని వారు బ్యాంకుకు వెళ్లి వాళ్ళ అకౌంట్ తో ఆధార్ మ్యాపింగ్ చేయించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్డీఎం రామచంద్ర రావు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

నగరపాలక మరో పెట్రోల్ పంప్ ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: 19వ వార్డు జొహరపురం రోడ్డున నగరపాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, వచ్చే వారంలో పంప్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన పెట్రోల్ పంప్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే బుధవారపేటలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. బుధవారపేట శ్రీ దామోదరం సంజీవయ్య పార్కులో సౌకర్యాలపై స్థానికులను ఆరా తీశారు. నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, పారిశుద్ధ్య తనిఖీదారులు రమేష్, హుస్సేన్, మునిస్వామి పాల్గొన్నారు.

పౌర సరఫరాల గోదాము పాయింట్ తనిఖీ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : పట్టణంలోని పౌర సరఫరాల గోదామును బుధవారం ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా గోదాములో ఉన్న రేషన్ నిల్వలు, పంపిణీ విధానం, భద్రతా ఏర్పాట్లు, లెక్కలు, రికార్డుల నిర్వహణపై సబ్ కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద అర్హులైన కుటుంబాలకు పంపిణీ చేయబడుతున్న రేషన్, ఇతర అవసర వస్తువులు లబ్ధిదారులకు సమయానికి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. రేషన్ పంపిణీ ప్రక్రియలో ఏ విధమైన అవకతవకలు చోటుచేసుకోకూడదన్నారు. అనంతరం బియ్యం, జొన్న బస్తాల బరువును తనిఖీ చేసి పరిశీలించారు. తహశీల్దార్ శేష ఫణి, ఉప తహశీల్దారు వీరేంద్ర గౌడ్ పౌరసరఫరాల ఉప తహసీల్దార్ చంద్ర కళ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రైతులు భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ గీతా ప్రియదర్శిని తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో రీ సర్వే పనులు పూర్తయినట్లు తెలిపారు. రైతులు ఎవరికైనా భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, సంవత్సరంలోపు సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రీ సర్వే పనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులు అధికారులకు సహకరించారని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ లలిత కుమారి, వీఆర్వో ఆదెప్ప, గ్రామ సర్వేయర్ రామాంజనేయులు, రాజు, టీడీపీ నాయకులు నర్సింహులు, మానప్ప, నాగేష్, బసప్ప, పెద్ద ఆంజనేయ, లక్ష్మన్న, ఈరన్న, అంగడి రెడ్డి, నరసయ్య, మహబూబ్, రైతులు పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రామంలో స్వమిత్ర సర్వే చేపట్టాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: గ్రామాల్లో స్వమిత్ర సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని డిప్యూటీ ఎంపీడీవో మంజుల అన్నారు. బుధవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఎంపీడీవో కార్యాలయంలో సర్వేర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మండలంలో మన్నెగుంట, కటారు కొండ, చిట్యాల, ఎలకలచెరువు గ్రామాల్లో స్వమిత్ర సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్ఓ, గ్రామ సర్వే, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ బృందంగా ఏర్పడి సర్వే చేపట్టాలని ఆమె అన్నారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేలు రాజశేఖర్, హరికృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

బైక్‌ను ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం

విశాలాంధ్ర-గూడూరు: కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు-బళ్లారి హైవే నేరవాడ స్టేజి వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో శివ(18), శాంతిరాజ్ (21) అనే యువకులు మృతి చెందారు. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం గూడూరు మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన శాంతి రాజు కర్నూల్లో ఏసీ మెకానిక్ పనులకు వెళ్లగా, శివ అనే యువకుడు తాపీ మేస్త్రి పని చేస్తున్నాడు. రోజులాగే పనులు ముగించుకుని కర్నూలు నుండి బైక్ పై తిరుగు ప్రయాణంలో నేరవాడ స్టేజి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఇద్దరి యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకే గ్రామంలో ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో రోధనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యులు శోక సము ద్రంలో మునిగారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కె.నాగలాపురం ఎస్సై శరత్ కుమార్ రెడ్డి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి సమన్వయం అవసరం

విశాలాంధ్ర - నందవరం: మండలంలోని ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను ప్రజా ప్రతినిధులు ముందుకు తెస్తూ, అధికారులు సమయానుకూల చర్యలు తీసుకోవాలన్నారు. పులిచింత గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పైపులైన్ మరమ్మతుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో రిసర్వే చేసిన ప్రాంతాల్లో 381 జాయింట్ ఎల్పీఎంలు ఉన్నాయని, భూ సంబంధిత రికార్డులు సరిపోకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. జాయింట్ ఎల్పీఎంలు ఇద్దరు పక్షాలు కార్యాలయానికి వచ్చి అంగీకార పత్రాలు ఇస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కుళ్ళిన కూరగాయలతో వంట వండిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - హొళగుంద: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు కుళ్ళిన టమోటా, పాడైపోయిన ఉల్లిగడ్డలతో భోజనాలు వండి విద్యార్థులకు వడ్డిస్తున్నారు. పూర్తిగా పాడైపోయిన కూరగాయలతో భోజనాలు విద్యార్థులకు అందించడం దారుణం అన్నారు. సిబ్బంది, వంట ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున డిమాండ్ చేశారు. మారుమూల మండలం కావడంతో అధికారుల పర్యవేక్షణ కారువైందన్నారు. ఇంతకు ముందు ఇలా జరిగిన అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం అంటే విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలతో నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఆగస్టు 2న నగరపాలక సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఆగస్టు 2న నగరపాలక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని, మేయర్ బీవై రామయ్య, మంత్రి టీజీ భరత్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశంలో 19 అంశాల అజెండాపై చర్చించి, నిర్ణయం తీసుకుంటారని కమిషనర్ వెల్లడించారు.

పొరుగు వారికి సహాయపడాలి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు నగరంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న బీసీ హాస్టల్ కు డాక్టర్ శంకర్ శర్మ ఫ్యాన్లను పంపిణీ చేశారు. బీసీ హాస్టల్ వార్డెన్ డాక్టర్ శంకర్ శర్మను కలిసి హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన డాక్టర్ శంకర్ శర్మ గాయత్రీ ఎస్టేట్ లోని సాయి గురుదత్త పాలిక్లినిక్ లో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే సీలింగ్ ఫ్యాన్లను వార్డెన్ రమేష్‌కు అందించారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ధనవంతులు పేదవారికి సహాయం చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో దాతలు సహాయం చేయాలని ముఖ్యమంత్రి సైతం సూచించడం జరిగిందని శంకర్ శర్మ పేర్కొన్నారు. జపాన్ దేశంలో ఒకరికొకరు సహాయం చేసుకుంటారని అందువల్లే వారికి ఆయుషు ఎక్కువగా ఉంటుందన్నారు. పేదలకు సహాయం చేయడం వల్ల పేదవారు కాదన్నారు. విద్యార్థులకు నేడు సహాయం చేయడం వల్ల భవిష్యత్తులో వారు ఇతరులకు సహాయం చేస్తారని తెలిపారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర - గోనెగండ్ల: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సీపీఐ సీనియర్ నాయకులు వి.మద్దిలేటి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి మద్దిలేటి, రైతుసంఘం నాయకులు యూనుస్‌లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దమర్రివీడు గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సచివాలయం ఉద్యోగస్తులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కౌలు చేసిన కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలి. బోగ్గ మద్దిలేటి, కాడప్ప, రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పత్తికొండ: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బుధవారం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు బాధితులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ అనారోగ్యాల బారిన పడి వైద్య ఖర్చులకోసం ఇబ్బందులు పడుతున్న పేదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎం సహాయ నిధి ద్వారా సహాయం పొందవచ్చన్నారు.

తుంగభద్ర దిగువ కాలువపై ఐరన్ ఫుట్ బ్రిడ్జి నిర్మాణం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కౌతాళం మండలం ఉరుకుంద - ఓబుళాపురం మార్గంలో ఉన్న తుంగభద్ర దిగువ కాలువపై ఉన్న ఐరన్ ఫుట్ బ్రిడ్జి కూలిపోయిందని పత్రికల్లో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు. బ్రిడ్జి సరిగా లేకపోవడం వల్ల పాదచారులు నడవడానికి ఇబ్బందిగా ఉందని, మూడు రోజుల క్రితం స్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్న విద్యార్థుల్లో ఒకరు బ్రిడ్జికి పడిన రంధ్రం నుంచి నీటిలో పడిపోయారనే వార్తను చూసి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించి, ఐరన్ ఫుడ్ బ్రిడ్జి అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అధికారులు ఒక్క రోజులో బ్రిడ్జికి ఐరన్ షీట్ వేయడంతో పాటు ఒరిగిన రెయిలింగ్‌ను పునరుద్ధరించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-హొళగుంద: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని సర్పంచ్ కురువ చాముండేశ్వరి విజ్ఞప్తి చేశారు. ఎల్లార్తిలో బుధవారం డ్రైనేజీలో పెరిగిపోయిన పూ డికను తొలగించారు. బయలు ప్రదేశంలో పడిన చెత్తను పారిశుద్ధ్య కార్మికుల ద్వారా ఎత్తివేశారు. ప్రజలు చెత్తను డ్రైనేజీలో వేయకుండా చెత్త కుండీలో వేస్తే పారిశుద్ధ కార్మికులు చెత్తను ఎత్తుకెళ్తారని అన్నారు. గ్రామంలో విద్యుత్, మంచి నీటి సదుపాయం సక్రమంగా అందిస్తున్నామని పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గిరి పాల్గొన్నారు.

ప్రారంభమైన సిల్వర్ సెట్ కౌన్సిలింగ్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన సిల్వర్ సెట్ కౌన్సెలింగ్ బుధవారం క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస్‌లు ప్రారంభించారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ కళాశాల అంటే ఒక బ్రాండ్ అని, ఇక్కడ చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాస్ మాటాడుతూ ఇక్కడ సీటు పొందిన విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని విద్యాలయానికి, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సిల్వర్ సెట్‌లో రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని జాహ్నవికి రిజిస్ట్రార్, ప్రిన్సిపల్ సీట్ అలార్ట్ మెంట్ అర్హత పత్రం అందజేశారు. సెట్ కన్వీనర్ డాక్టర్ వాయిజ్ మాట్లాడుతూ మొదటి రోజు 120 మంది కౌన్సిలింగ్‌కి హాజరయ్యారని, ఒక్క సీటుకు ముగ్గురు చొప్పున కౌన్సెలింగ్‌కు పిలిచామని, దాంట్లో బీఏ హిస్టరీలో 22 సీట్లకు 22 మందికి సీట్లు కేటాయించామని, ఎకనామిక్స్‌లో 22 సీట్లకు 22 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామన్నారు. నిర్ణీత గడువులో కౌన్సిలింగ్ వచ్చిన వారికే సీట్లు కేటాయిస్తామని రానివారికి ఉండవని ఆయన స్పష్టం చేశారు. నేడు బిఎస్సి గ్రూప్స్‌కి కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు ఎల్లా కృష్ణ, ఫామీదబేగం, ఓబులేసు, రాజశేఖర్, నాగన్న, నరేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆస్పరి : ఆగస్టు 9,10,11వ తేదీలలో కర్నూలు పట్టణంలో జరుగు సిపిఐ 24వ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి లు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలేనని వారు స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందారన్నారు. ఇప్పటికీ నియంతృత్వ పోకడలు, అవినీతి మితిమీరిందని అన్నారు. ధరలను నియంత్రించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారే కానీ కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్ట్ నాయకులు భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామాంజిని, రంగప్ప, బజారి, మహానంది, పెద్దయ్య పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో మోసపోయిన ప్రజలు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు మోసపోయారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని స్తోత్రము ఎర్రగుడి గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పరిపూర్ణంగా అమలు చేయలేక ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించి అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ గిరిబాబు, ఉపాధ్యక్షులు సుభాష్, యూత్ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, నగరి మాధవరావు నారాయణరెడ్డి, మూలింటి మాదన్న, ట్రాక్టర్ రాముడు, రామలింగడు, మౌలాలి, తిరుపాల్ పోతుగల్లు వెంకటేష్, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని బిసి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఇండియా ప్రభుత్వము ఏర్పడి 18 నెలలు గడిచిన బీసీ రక్షణ చట్టం ప్రస్తావనే కనబరుగైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీసీలకు పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఏర్పాటు చేయడమైందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలు 50శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షులు ధనాపురం శేషన్న,రిటైర్డ్ షేక్ శవాలి, బండారి రాజేశ్వరరావు, డాక్టర్ వీరేష్, రామ లింగప్ప, నల్లారెడ్డి, బెస్త ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌కార్డులేని అనాధలకు స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక బంగారుపేట నందు ఆధార్‌కార్డులేని అనాధ పిల్లలు గుర్తించి వారికి ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేలా చేయడానికి స్పెషల్ ఆధార్ డ్రైవ్ బంగారు పేట సచివాలయంలో బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఆధార్ కార్డులేని పిల్లలకు ఆధార్ కార్డులు మంజూరు చేసే ప్రక్రియను బంగారు పేట సచివాలయం నందు ప్రారంభించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల సహకారంతో, జిల్లా సచివాలయం ఆధార్ ఇంచార్జీ శంకర్ రెడ్డి బృందం సహకారంతో బంగారు పేటలోని పిల్లలకు ఆధార్ కార్డులను జారీ చేశారు.

జూలకల్ టీడీపీ సీనియర్ నేత మృతి

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని జులకల్ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత కే సత్యనారాయణ రెడ్డి (67) బుధవారం అకాల మృతి చెందారు. ఉదయం ఇంటి నుండి బయటకు వస్తుండగా హఠాత్తుగా కుప్పకూలిపోగా ఆసుపత్రికి తరలించేలోపు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సత్యనారాయణ రెడ్డి మృతి విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి జూలకల్లు గ్రామానికి చేరుకుని భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సత్యనారాయణ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని వారి కుటుంబానికి టిడిపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని మనో ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జె.సురేష్, సింగిల్ విండో డైరెక్టర్ రేమట వెంకటేష్, సాగునీటి సంఘం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, గూడూరు ముస్లిం మైనార్టీ నాయకులు సులేమాన్, పలువురు టిడిపి నేతలు తదితరులు పాల్గొని భౌతికయానికి నివాళులర్పించారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ : టిడిపి సీనియర్ నాయకుడు కె.సత్యనారాయణ రెడ్డి మృతి పట్ల కోడుమూరు మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడు సత్యనారాయణ రెడ్డి స్వగ్రామం జూలకల్లో పార్థీవ దేహానికి జరదొడ్డి సుధాకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ అజాతశత్రువుగా రాజకీయాలు చేసి సత్యనారాయణ రెడ్డి ప్రజల మన్నన పొందాలని గుర్తు చేశారు. సత్యనారాయణ రెడ్డి లాంటి నాయకుడు ప్రజల మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.

ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక పాత బస్ స్టాండ్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌ను నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తో కలిసి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడారు. ప్రతి రోజు భోజనం ఇక్కడే చేస్తారా.. భోజనం ఏ విధంగా ఉంది అని ఆరా తీశారు. వారు స్పందిస్తూ ప్రతి రోజు ఇక్కడే భోజనం చేస్తామని, భోజనం నాణ్యతగా, రుచిగా ఉంటుందని కలెక్టర్‌కి తెలిపారు.. అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఎంతమంది భోజనం చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్‌లో మంచి భోజనం అందించడంతో పాటు శుభ్రత పాటించాలని, సకాలంలో భోజనం అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. బయట కింద కూర్చొని భోజనం చేస్తున్న వారి కొరకు టేబుల్ లను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ అన్న క్యాంటీన్ పరిసరాలలో పూలు అమ్ముకునే వారితో మాట్లాడారు. పూలు ఎక్కడి నుంచి తీసుకొచ్చి అమ్ముతారు, ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తారా, భోజనం రుచి ఏ విధంగా ఉంది, ఏమైనా పింఛన్ వస్తుందా అని కలెక్టర్ వారిని ఆరా తీశారు. వారు స్పందిస్తూ పూలు బెంగళూరు నుండి తీసుకొచ్చి అమ్ముతామని, ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తామని, భోజనం చాలా రుచిగా ఉంటుందని కలెక్టర్‌కి తెలిపారు.

గిరిజన ప్రధానోపాధ్యాయురాలిపై వివక్షత తగదు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పట్టణంలోని భాస్కర్ రెడ్డి కాలనీలో ఉన్న కేజీబీవీ విద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గిరిజన ప్రధానోపాధ్యాయురాలు పట్ల ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు వివక్షతకు గురి చేస్తే సహించేది లేదని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ మారుతి రావు హెచ్చరించారు. కేజీబీవీ గిరిజన ప్రధానోపాధ్యాయురాలు పట్ల వస్తున్న ఆరోపణలకు స్పందిస్తూ బుధవారం కేజీబీవీ విద్యాలయాన్ని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ మారుతిరావుతో పాటు మాజీ కౌన్సిలర్ దిలీప్ దోక, పట్టణ అధ్యక్షుడు సాయి నాథ్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకులు శ్రీనిత్ సందర్శించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు ఉద్దేశ పూర్వకంగా ప్రధానోపాధ్యాయురాలిపై సమస్యలను సృష్టిస్తున్నారని సమాచారం అందడం జరిగిందన్నారు. సుదీర్ఘ 12 సంవత్సరాలుగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేత అనేకసార్లు ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా అవార్డులను అందుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అధికార దుర్వినియోగంతో ఎమ్మెల్యే అనుచరుడు దురగతానికి పాల్పడడం, వివక్షతను చూపడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టి గిరిజన ప్రధానోపాధ్యాయురాలు కండగా నిలవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు వైఖరి మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తూ పోరాటాలు చేసేందుకు సన్నద్ధమవుతుందని మీడియా ముఖంగా తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 31, జూలై 2025

కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండల కేంద్రంలో కొండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి సంప్రోక్ష, కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి దంపతులు బుధవారం పాల్గొన్నారు. నరసింహ స్వామి ఆలయం జీర్ణదశకు చేరుకోవడంతో రాంకో యజమాన్యం రూ.7.50కోట్లతో పునర్ నిర్మించింది. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎర్రబోతుల పాపిరెడ్డి దంపతులు కుంభాభిషేక, మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వాదాలు దీవెనలు తీర్థ ప్రసాదాలను వారికి అందించారు.

రాంకో యజమాన్యానికి అభినందనలు: శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పునర్నిర్మించిన రాంకో యాజమాన్యానికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అభినందనలు తెలిపారు. జీర్ణదశకు చేరిన ఆలయాన్ని పునర్ నిర్మించాలని మొదట ప్రతిపాదించినది కీర్తిశేషులు సీనియర్ నాయకులు ఎర్రబోతుల వెంకటరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కాటసాని తెలిపారు. పురావస్తు శాఖతోపాటు దేవదాయ శాఖ నుండి అనుమతులు తీసుకువచ్చి పునర్నిర్మాణానికి గత వైసిపి ప్రభుత్వంలో అడుగులు పడ్డాయి అన్నారు. మండల కేంద్రంలో అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా కళ్యాణ మండపానికి తమ హయాంలోనే 1.75 ఎకరాల ను కేటాయించి పర్మిషన్ ఇచ్చామని తెలిపారు. రాంకో యజమాన్యం కళ్యాణ మండపాన్ని కూడా నిర్మించింది అని ఇది మండల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రాంకో యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆడబిడ్డ నిధి ఇవ్వకుండా మహిళలను మోసం చేసిన సీఎం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఆడబిడ్డ నిధి ఇవ్వకుండా మహిళలను ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు, నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు, కర్నూలు జిల్లా ఇంచార్జ్ జెంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ ఆరోపించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆళ్లగడ్డ సమన్వయకర్త బరగొడ్ల హుస్సేన్ బాష అధ్యక్షతన ఆయన మాట్లాడారు. ఏరుదాటాక తెప్ప తగలేసినట్లుగా సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారన్నారు. ఆడబిడ్డ నిధి పేరిట ఇంటింటా బాండ్లు పంపించి, వాగ్దానాల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయిని కూడా ఇవ్వకుండా మహిళలను దారుణంగా మోసం చేశారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున ఆడబిడ్డ నిధి పేరిట ఏటా రూ.18 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో స్పష్టంగా పేర్కొనబడిన ఈ హామీని అమలు చేయకుండా ప్రభుత్వం మొసలి కన్నీళ్లు కార్చడం బాధాకరమన్నారు. తొలి ఏడాది కింద బకాయిగా ఉండాల్సిన మొత్తం రూ.32,400 కోట్లు ఎగ్గొట్టి, రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల హక్కులు హరించడమే కాదు, వారికి వెన్నుపోటు పొడిచిన చర్య అని మండిపడ్డారు. రాష్ట్రంలోని మహిళలు ఈ ఏడాదైనా ఆ నిధులు అందుతాయనే ఆశగా ఎదురు చూస్తుండగా.. కూటమి ప్రభుత్వంలోని కీలక మంత్రి అచ్చెన్నాయుడు ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మాల్సి వస్తుందని చేసిన వ్యాఖ్యలు పుణ్యమా అని ఆశలన్నీ ఆవిరయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని సుమారు 1.80 కోట్ల మహిళలకు నెలకు రూ.1500 చొప్పున 13 నెలల కాలంలో రూ.35,100 కోట్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. కానీ ప్రభుత్వం చేతులెత్తేయడం తీవ్ర దురదృష్టకరం అని లక్ష్మీనరసింహ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ అభివృద్ధి కోసం 11 సంవత్సరాలలో ఎంత బడ్జెట్ కేటాయించారో బిజెపి నేతలు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ రైతులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హెూదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కోసం పార్లమెంట్లో రాజ్యసభలో ఎంపీలు, రాజ్యసభ సభ్యులు నోరు ఇప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి సంజీవ కుమార్, షాదీక్ హుస్సేన్, హరున్ రషీద్, రఫీ, మహబూబ్ బాష, జుబేర్ పాల్గొన్నారు.

ఓట్ల కోసమే చంద్రబాబు అబద్ధపు హామీలు

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు రూరల్ : బాబు షూరిటీ మోసం గ్యారెంటీ ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగ శేషప్ప అధ్యక్షతన 24వ వార్డు కౌన్సిలర్ రామాంజినమ్మ, ఇంచార్జీ బజారి, 25వ వార్డు ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయ కులు మాట్లాడుతూ 24, 25 వార్డుల్లో ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ప్రత్యక్షంగా చేశామన్నారు. చంద్రబాబు చేసిన హామీలన్నీ ఓట్లు పొందేందుకని, హామీల అమలు చేయాలనే ప్రయత్నరా చేయలేద న్నారు. ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసిన చంద్రబాబుకు మళ్ళీ అవకాశం కల్పించొద్దని, ప్రజలు మళ్ళీ మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, అధ్యక్షులు శివ, పట్టణ ఉపాధ్యక్షులు బజార్ రెడ్డి, 24వ వార్డు కౌన్సిలర్ రామంజినమ్మ, ఇన్చార్జి బజారి, 25 వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి,గడ్డం అంజి యువ సేన జిల్లా అధ్యక్షులు మాచాని రఘు, 24, 25 వార్డుల నాయ కులు రవి చంద్ర, నారాయణస్వామి, నాగరాజు, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

తిరుపతి ట్రైన్ స్టాపింగ్‌కు అనుమతి

విశాలాంధ్ర – కోవెలకుంట్ల: గుంటూరు – తిరుపతి రైలు కోవెలకుంట్ల రైల్వే స్టేషన్‌లో నిలిపేందుకు సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు అనుమతులు ఇచ్చినట్లు స్టేషన్ మాస్టర్ గురు చరణ్ ప్రసాద్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. గత కొంతకాలంగా గుంటూరు – తిరుపతి (ట్రైన్ నెంబర్ 17261), తిరుపతి – గుంటూరు (17262) కోవెలకుంట్ల, జమ్మలమడుగు రైల్వే స్టేషన్‌లలో రైలు స్టాపింగ్‌ను అధికారులు రద్దు చేశారు. ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో ఈ రెండు స్టేషన్‌లలో ట్రైన్‌ను నిలపడం లేదు, అయితే కోవెలకుంట్లకు చెందిన ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఇటీవల రైల్వే శాఖ అధికారులను కలిసి కోవెలకుంట్ల రైల్వేస్టేషన్ లో ప్రయాణికుల సౌలభ్యం కోసం రైలు స్టాపింగ్ కు అనుమతులు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీంతో ఉన్నతాధికారుల స్పందించి కోవెలకుంట్ల, జమ్మలమడుగు రైల్వే స్టేషన్ లలో తిరుపతి – గుంటూరు, గుంటూరు – తిరుపతి ట్రైన్‌లను నిలిపేందుకు అనుమతి ఇచ్చారని కోవెలకుంట్ల స్టేషన్ మాస్టర్ గురు చరణ్ ప్రసాద్ తెలిపారు.

మహిళల రక్షణకు పార్లమెంట్ కఠిన చట్టం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: మహిళలను అవమానించిన, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన, దౌర్జన్యం చేసిన మహిళలకు రక్షణ కల్పించేందుకు పార్లమెంట్ ప్రత్యేకమైన, కఠిన చట్టం తీసుకువచ్చి శిక్షించాలని ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు. టిడిపి ఎమ్మెల్యే పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే చేసిన దుర్మార్గపు వ్యాఖ్యల గురించి, ఆంధ్రప్రదేశ్ లో అధికారపార్టీ మహిళా ప్రజా ప్రతినిధులపై వైఎస్ఆర్ సిపి నాయకులు చేస్తున్న అసభ్య, అనుచిత పదజాలంపై బుధవారం లోక్ సభ జీరో అవర్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడారు. స్త్రీలపై దౌర్జన్యం ఇక సహించేది లేదని, న్యాయం తక్షణమే జరగాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లారు. లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, ఎపి సీఎం చంద్రబాబు నాయు డులు మహిళలను గౌరవిస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించి ప్రోత్సహిస్తున్నారని, 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్ట సభల్లో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని, అయితే మహిళలకు రక్షణగా పార్లమెంట్ ద్వారా కఠిన చట్టం తెచ్చి మహిళలను కించ పరిచినా, దౌర్జన్యం చేసినా, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికీ వెంటనే కఠిన శిక్ష పడేలా చూడాలని కోరారు.

స్మశాన స్థలం ఏర్పాటు చేయండి : ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర – నందవరం : పూలచింత గ్రామంలో 2 ఎకరాల స్థలం 18 ఏళ్ల కిందట ప్రభుత్వం ఇచ్చిన 16ఎ సర్వే నెంబర్‌లో స్మశానం ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పెద్దయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి సురేష్ కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో పీ4 కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వెయ్యి కుటుంబాలు, 2వేల జనాభా పైగా ప్రజలు నివాసం ఉంటున్నారని, స్మశాన స్థలంలేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. గ్రామ సమీపంలో స్మశాన రోడ్డు వెళ్లే దారిలో బీసీలో ఒకపక్క, ఎస్సీలు ఒకపక్క చనిపోయిన మనుషులను పూంచడం జరుగుతుందని, కొన్నిసార్లు స్థలం లేక శవం తీసి శవాన్ని పూండండం జరుగుతుందన్నారు. గ్రామానికి స్మశాన స్థలం కోసం పలుమార్లు అధికారులు చెప్పిన జాప్యం చేస్తున్నారని సబ్ కలెక్టర్‌కీ వివరించారు. సబ్ కలెక్టర్ స్పందించి 17 రోజుల్లోపు సమస్య పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సుధాకర్, నరసింహులు, చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పని చేయని జనరేటర్

విశాలాంధ్ర – వెలుగోడు: ప్రభుత్వం వైద్యం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది అయినా ప్రజలకు వైద్యం అందని ద్రాక్ష లాగా తయారైంది. వెలుగోడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సౌకర్యాలు కరువైయ్యాయి. ల్యాబ్ టెస్ట్ రిజల్ట్స్ కోసం కరెంట్ పోతే గంటల కొద్ది నిరీక్షాల్సి వస్తుంది.వైద్యశాలలో 11గంటలకు కరెంట్ పోయింది. ల్యాబ్ టెస్ట్‌ల కోసం నిరీక్షిస్తున్న రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. జనరేటర్ కూడా పని చేయక పోవడంతో ల్యాబ్ టెస్ట్ రిజల్ట్స్ కోసం సాయంత్రం 4 గంటల వరకు వేచి, చూడాల్సి వస్తుంది. వైద్యశాలలో ఎక్సరే పరికరం ఏర్పాటు చేశారు. కానీ ఆసుపత్రి ప్రారంభించిన నాటి నుంచి అది పనిచేయడం లేదు. ఒక పార్ట్ తక్కువగా ఉన్నట్లు సమాచారం. ఎక్సరే పనిచేసే విదంగా వైద్యులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఆసుపత్రి నందు డా. వేణుగోపాల్ బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో ఇంత వరకు ఎవరిని నియమించ లేదు. నాలుగు రోజులుగా ఒక్కరు లేదా, ఇద్దరు వైద్యులే విధులు నిర్వహిస్తున్నారు. మిగతా వైద్యులు సెలవులో ఉన్నారు. దింతో రోగుల రద్దీతో ఇద్దరు వైద్యులు అవస్థలు పడుతున్నారు. వైద్యుల నియామకం వెంటనే చేపట్టి, సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

స్వమిత్ర పథకంపై శిక్షణ

విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్,డిప్యూటీ ఎంపీడీఓ తాహీర్‌హుసేన్‌ల ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ సహాయకులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వమిత్వ అనేది గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకమన్నారు. ఈ పథకం సామాజిక-ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రవేశ పట్టిందన్నారు. ఈ పథకంలో మండలంలో ఎంపిక అయిన 10 గ్రామాల్లో సర్వే చేయనున్నారన్నారు. ఆస్తి డేటాను సేకరించేందుకు డ్రోన్‌లతో సహా వివిధ సాంకేతికతను ఉపయోగిస్తారన్నారు. అనంతరం శిక్షకుడు హరి ఈ పథకంపై శిక్షణ ఇచ్చారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు అహర్నిశలు కృషి

విశాలాంధ్ర – ఆదోని రూరల్: రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఇంద్ర నగర్ కాలనీలో వార్డ్ టీడీపీ నాయకులు మద్దికేరా రామకృష్ణ, తబలా రాముడు, వెంకటేష్,రామాంజనేయులు, నరేష్, గోలెం రాజు, విజయ్ పలువురు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సూరం భాస్కర్ రెడ్డి నాయకత్వంలో సూపర్ పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని గడపగడప తిరుగుతూ ఇప్పటివరకు ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి గురించి క్లుప్తంగా ప్రజలకు వివరించారు. రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా అభివృద్ధి చేసి చూపించే దిశలో ఎన్డీఏ ప్రభుత్వం మ్యానిఫెస్టో ప్రకారం సంక్షేమ అమలు చేయడం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, భవిషత్తు తరానికి ఆర్థిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా సంక్షేమాన్ని వినియోగించు కోవాలన్నారు. ప్రభుత్వము అందించిన సంక్షేమ నిధులతో వివిధ వ్యాపార రంగాలు తదితర సంస్థలలో సంక్షేమాన్ని రెట్టింపు చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రామచంద్ర, ఫక్రుద్దీన్, బుద్ధారెడ్డి, మల్లికార్జున, సోమశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి,ఇస్వి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ హైస్కూల్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర – హొళగుంద : ఉర్దూ హై స్కూల్ ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం ఎంఈఓ-2 కబీర్, ఇంచార్జ్ హెడ్మాస్టర్ యూనస్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు ఈస మాట్లాడుతూ హొళగుంద జడ్పీ హైస్కూల్లో కన్నడ, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో విద్యార్థులకు విద్యాబోధన అందుతుందని ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థుల విద్యార్థులను ఇబ్బంది కలుగుతుందని ఆవేదన చెందారు. ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో 90 మంది విద్యార్థులు బోధనలు చేస్తున్నారని ఎల్లార్తి, ఇంగళదహాల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉర్దూ మీడియం చదువుతున్నారని అన్నారు. హై స్కూల్ ఏర్పాటు చేస్తే విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఉండద నీ అన్నారు. హైస్కూల్లో విద్యార్థుల విద్యార్థులకు అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయని విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక ఉర్దూ మీడియం హై స్కూల్ ఏర్పాటు చేస్తే ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. డీఈవో తెలియని తీసుకొని ఉర్దూ మీడియం పాఠశాలను నడపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు నెంబర్లు అమీద్, అబ్దుల్ రెహమాన్, మైనార్టీ మత పెద్దలు శాలి షబ్బీర్, ఇర్ఫాన్, ముల్లా సుభాన్, మునీర్ బేగ్, ముల్లా ఆఫీస్, విద్యా కమిటీ చైర్మన్ ఇర్ఫాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భక్తులకు మంచినీటి వసతులు కల్పిస్తాం

విశాలాంధ్ర –హొళగుంద: ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గా దర్శనం కోసం వచ్చి భక్తులకు మంచినీటి వసతులు కల్పిస్తామని టిడిపి నాయకులు కురువ సర్దార్ అన్నారు. భక్తులకు మంచినీటి సదుపాయం కల్పించడానికి రెండు సింటెక్ మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేశామని ప్రజలు నీటిని వృధా చేయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. దర్గా దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో దర్గా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. టిడిపి నాయకులు బంధప్ప, ప్రజా సేవకుడు షాఫీ ర్ ఖాన్, కె.శ్రీమల్లి, తదితరులు పాల్గొన్నారు. షాఫిర్ ఖాన్, కురువ సర్దార్ ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకులను దర్గలో ఏర్పాటు చేశారు

శ్రీ సంకల్ప్ పాఠశాలలో ప్లాస్టిక్ రహిత అవగాహనా సదస్సు

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ పాఠశాలలో ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నాటికలు, నృత్యాలు, రాంప్ వాక్‌లతో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్న సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థులు మళ్ళీ ఉపయోగించగల, పర్యావరణానికి హాని కలిగించని వస్తువులను వాడుతూ తమ సృజనాత్మకతతో దృశికరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సంకల్ప్ పాఠశాల అధినేత సుధాకర్, అధినేత్రి రమ్యారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ప్రేక్షకులు ప్లాస్టిక్ వాడకాన్ని, మరి దాని వల్ల వచ్చే దుష్పరిణామాల గురించి తెలుసుకున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని బాటసవారమ్మ కాలనీలో ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత తమకే దక్కిందన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ముత్యాల తిరుపాల్, వెంకటపతి,బీటీ. గోవింద్, రవితేజ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల భద్రత మీరే చూసుకోండి

విశాలాంధ్ర – వెలుగోడు : రాష్టంలో ఇటీవల బ్యాంకు లలో చోరీలు పెరిగి పోతున్న దృష్ట్యా, బ్యాంకు ల భద్రత విషయం లో బ్యాంకు వారే తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఎస్. ఐ సురేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం వెలుగోడు పట్టణం లోని కెనరా, ఎపిజిబి, ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్లకు, వేల్పనూరు, రేగడ గూడూరు గ్రామాల్లో గల బ్యాంకు మేనేజర్లకు నోటీసులు ఇచ్చారు. బ్యాంకులో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైతే వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకోవాలని మీ బ్యాంకుల భద్రతను మీరే చూసుకోవాలని అన్నారు.

ట్రాఫికింగ్ వ్యతిరేకంగా కర్నూలు రైల్వే స్టేషన్‌లో అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర – కర్నూలు : ట్రాఫికింగ్‌కి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. ఇది మానవ హక్కుల ఉల్లంఘన. ఈ దౌర్జన్యాన్ని అరికట్టేందుకు సమాజం ముందుకు రావాలి అని కర్నూలు జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ జుబైదా బేగం పిలుపునిచ్చారు. వరల్డ్ డే అగైనెస్ట్ ట్రాఫికింగ్ సందర్భంగా కర్నూలు సిటీ రైల్వే స్టేషన్‌లో యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్టు కింద కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ జుబైదా బేగం మాట్లాడుతూ ట్రాఫికింగ్ అనేది ఒక సంఘటిత నేరంగా వర్ణించారు. బాధితులను రక్షించేందుకు, సమాజం చేతులెత్తేయ కూడదు. మానవ అక్రమ రవాణాను పూర్తిగా అంతమొందించేందుకు ఐక్యంగా పని చేయాలి అన్నారు. కర్నూలు రైల్వేస్టేషన్ స్టేషన్ మాస్టర్ శేషపాణి, ఆర్పీఎఫ్ సీఐ రామ్ మోహన్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల వంటి బహిరంగ ప్రదేశాలలో ట్రాఫికింగ్ ఎక్కువగా జరుగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల సమాచారం 139, 1098 లేదా 100 నంబర్లకు తెలియజేయవచ్చని చెప్పారు. యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్టు జిల్లా కోఆర్డినేటర్ మౌనిక మాట్లాడుతూ 2025 సంవత్సరానికి థీమ్ మానవ అక్రమ రవాణా ఒక సంఘటిత నేరం – దౌర్జన్యాన్ని ముగించాన్నారు. కర్నూలు జిల్లా ట్రాఫికింగ్ నుండి పూర్తిగా విముక్తి పొందే దిశగా ప్రతి ఒక్కరూ కలసికట్టుగా ముందడుగు వేయాలని ఆమె పిలుపు నిచ్చారు. సీడబ్ల్యూసీ మెంబర్ మధుసుధాకర్, స్టేషన్ మాస్టర్ శేషఫణి, ఆర్పీఎఫ్ సీఐ రామ్ మోహన్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ మున్నాజీ రావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ శేషన్న, సమీర్, జీఆర్పీ రైటర్ మాధవ్ స్వామి పాల్గొన్నారు.

కరివేన, నల్లకాల్వ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్: మండల పరిధిలోని కరివేనా గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని హేమలత మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రైతులు ఎన్పీసీఐ ఇనాక్టివ్ ఉన్న రైతులు వారి బ్యాంకు నందు సంప్రదించి ఎన్పీసీఐ యాక్టివేషన్ చేయించుకోవాలని తెలిపారు.కావున రైతులందరూ ఒకటవ తేదీలోగా ఎంపీసీఐ మ్యాపింగ్ చేయించుకోవాలి. రైతులందరూ జూలై 31వ తేదీలోగా పంటల బీమాను చేయించుకోవాలని తెలిపారు. మొక్కజొన్న సాగుచేసిన రైతులు జూలై 31వ తేదీలోగా ఎకరానికి రైతు వాటా రూ 680 చెల్లించాలని తెలిపారు.కరివేన గ్రామంలోని రైతు సేవ కేంద్రం నందు యూరియా పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని రైతులు యూరియా గురించి ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని యూరియాను రైతు సేవ కేంద్రాలు, ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామన్నారు. నానో యూరియా వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. 500 ఎంఎల్ నానో యూరియా 45 కేజీల యూరియా బస్తాకు సమానమని నానో యూరియా వాడడం వలన రవాణా ఖర్చు,పెట్టుబడి ఖర్చు తగ్గి నేల, నీరు మరియు వాతావరణ కాలుష్యం ఉండదని తెలిపారు. పంట ఉత్పత్తి 10శాత పెరుగుతుంది. ఇతర పోషకాలు లభ్యత పెంచుతుంది. నానో యూరియా వాడకం వలన నత్రజని వినియోగశాతం 85 నుంచి 90 వరకు ఉంటుందని తెలిపారు.డ్రోన్ ద్వారా నానో యూరియా ఎకరానికి 350 ఎంఎల్ పిచికారి చేయడానికి సరిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, రాజశేఖర్, రైతు సేవ కేంద్రం సిబ్బంది పార్వతి బాయ్, అశోక్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

మేలురకం విత్తనాలనే వాడండి

విశాలాంధ్ర – చాగలమర్రి : రైతులు తమ పొలాలలో వ్యవసాయ అధికారులు సూచించిన మేలు రకమైన విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందాలని జిల్లా వనరుల వ్యవసాయ సహాయ సంచాలకులు చెన్నయ్య కోరారు. బుధవారం మండలంలోని పెద్దబోధనం గ్రామంలో వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీలు చెన్నయ్య,విజయశేఖర్‌లు మాట్లాడుతూ మొక్కజొన్న, మినుము పంటలలో అధిక ఎరువుల వాడకం వలన నేల ఆరోగ్యం దెబ్బతిని ఫలితంగా భూమి చౌడు బారి దిగుబడి తగ్గుతుందన్నారు. కనుక సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంట మార్పిడి చేసుకోవడం వలన చీడపీడల ప్రభావం తగ్గి ఆశించిన దిగుబడులు వస్తాయని కనుక రైతులు తప్పకుండా ఒకే పంట వేయకుండా పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులకు? సంబంధించిన పంట బీమాలపై ఏఓ రంగనేతాజీ వివరించారు. డిఆర్‌సిఏఓ వెంకటేశ్వర రెడ్డి, ఎఈఓ రేవతి, కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర – మిడుతూరు: ప్రతి విద్యార్థి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ తిరుపతి అన్నారు. బుధవారం స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు ఓఆర్ఎస్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓ ఉమా గైర్వాణి, వైద్య సిబ్బంది ముర్తు జావాలి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన కొత్తూరు అర్చక అధికార సిబ్బంది

విశాలాంధ్ర-పాణ్యం: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఇరువురిని కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అర్చక, అధికార బృందం బుధవారం కలిసి వేద మంత్రములతో ఆశీర్వచనములు నిర్వహించారు. కొలిమిగుండ్ల మండలంలోని సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సుమారు ఏడు కోట్ల రూపాయలతో నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కుంభాభిషేకంకు హాజరైన వారికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్వగృహం నందు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ గురు ప్రసాద్, నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారి మోహన్, అనంతపురం జిల్లా అధికారి తిరుమలరెడ్డి,కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఈవో రామకృష్ణ,యాగంటి ఈవో పాండు రంగారెడ్డి, అర్చకులు కిట్టయ్య స్వామి, సురేష్ స్వామి,ఆలయ అధికార సిబ్బంది సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు మిలిటరీ సుబ్బారెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి అర్చకులు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి, కంకణాధరణ (రక్ష) చేసి వేద మంత్రములతో ఆశీర్వదించారు.

స్వామిత్రపై అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర – పాములపాడు : మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు స్వామిత్వపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని ఏడు గ్రామాలైన పాములపాడు, కంబాలపల్లె, భాను ముక్కల, వాడాలా, మిట్ట కందల చెలిమిళ్ళ, మద్దూరు గ్రామాలను స్వామిత్వ ఫెస్ 2 క్రింద ఎన్నిక చేయబడిందని ఈ గ్రామాలకు సంబంధించిన పంచాయతీ సెక్రెటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు,మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమంలో శిక్షణను నిర్వ హించారు. ఈ శిక్షణ కార్యక్రమం నందు ఎన్నిక చేయబడ్డ గ్రామాలను గ్రామ కంఠం భూములు, ఇళ్లను సర్వే చేసి యజమాలను గుర్తించి వారి వివరములు ఆన్లైన్ నందు పొందు పరచుటకు గాను అత్యాధునిక సాంకేతికత ఉపయోగించి సర్వే చేయబడును. ఈ శిక్షణ కార్యక్రమంనకు శిక్షణ పొందిన సర్వేయర్ ద్వారా పంచాయత్ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి.సులోచన, మండలంలోని స్వామిత్వ ఎన్నిక చేయబడ్డ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్అసిస్టెంట్లు పాల్గొన్నారు.